ప్రజాశక్తి

మంగళవారం 24 సెప్టెంబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

భూ రాబందులకు రెవెన్యూ అండ

◆ గుడ్లవానిపాలెం, దారపాలెంల్లో రూ.కోట్ల విలువైన గెడ్డల కబ్జా ◆ కూటమి సర్కారులో చర్యలు శూన్యం

గుడ్లవానిపాలెంలో గెడ్డను కబ్జా చేసి వేసిన పెన్సింగ్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలో విలువైన భూములకు రక్షణ కరువైంది. గెడ్డలు, ప్రభుత్వ భూములు, గోర్జిలను కబ్జాకోరులు యథేచ్ఛగా స్వాహా చేసేస్తున్నారు. కూటమి సర్కారులో ఈ కబ్జాలపర్వంపై చర్యలు కానరావడం లేదు. పైపెచ్చు భూరాబందులకు రెవెన్యూ అండ పుష్కలంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

చినగదిలి మండలం సాగర్‌నగర్ సమీపంలోని గుడ్లవానిపాలెం, దారపాలెంల్లో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి, గెడ్డ తాజాగా కబ్జాకు గురయ్యాయి. పెన్సింగ్‌లు వేసేసి కొన్నాళ్ల తర్వాత అపార్టుమెంట్లను నిర్మించి అమ్ముకునే యత్నాల్లో కబ్జారాయుళ్లు ఉన్నారు. పెన్సింగ్ వేసాక గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకున్నవారూ ఉన్నారు. ఈ భూ రాబందులకు రాజకీయ, అక్కడక్కడా రెవెన్యూ అండ పుష్కలంగా ఉండడంతో ప్రభుత్వం ఏదైనప్పటికీ కబ్జాల పరంపర కొనసాగుతోంది. గుడ్లవానిపాలెం సర్వే నెంబరు 150లో ప్రస్తుతం ఇదే తతంగం నడుస్తోంది. మండల రెవెన్యూ యంత్రాంగానికి ఈ వ్యవహారాలపై సమాచారం ఉన్నప్పటికీ రెవెన్యూకు చెందిన కొంతమంది సిబ్బంది ఆక్రమణదారులతో లాబీయింగులకు పాల్పడి పట్టించుకోవడం లేదు. తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పాల్‌కిరణ్‌కు సైతం వీరు తప్పుడు నివేదికలు ఇస్తూ తప్పుదోవ పట్టిస్తున్నట్టు మిగతా 2లో..

దారపాలెంలో కబ్జాకు గురైన గెడ్డ స్థలం

విశాఖలో నిరసన తెలుపుతున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందే..

బ్లాక్ డే నిరసనల్లో కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందేనని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. లేడర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో కార్మిక, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన సోమవారం నిరసనలు వెల్లువెత్తాయి. మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలంటూ పెద్ద పెట్టున ఆందోళనకారులు నినదించారు.

(వార్తలు 5లో..)

ప్రత్యేక గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

▶ వార్త 8లో..

వేట నిషేధ భృతిని వెంటనే ఇవ్వాలి : సిపిఎం

▶ వార్త 5లో..

మృతుల కుటుంబాలకు మంత్రి అనిత పరామర్శ

▶ వార్త 8లో..

సమావేశంలో పాల్గొన్న వాల్తేరు రైల్వే డివిజన్ పరిధిలోని ఎంపీలు

రైలు సర్వీసులు, సౌకర్యాలపై విస్తృత చర్చ

విశాఖ వేదికగా వాల్తేరు డివిజన్ ఎంపీల కమిటీ సమావేశం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ పార్లమెంటు సభ్యుల సమావేశం విశాఖలో సోమవారం ఉదయం ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన పది మంది ఎంపీలు హాజరయ్యారు. ఈ కమిటీ చైర్మన్‌గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడును నామినేట్ చేసింది. అనంతరం జరిగిన సమవేశంలో రైల్వే మౌలిక సదుపాయాలు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. రైలు సర్వీసులు, స్టాప్‌లు వంటి అంశాలపైనా చర్చ మిగతా 2లో..

దేవాదాయ శాఖలో బదిలీలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖలో బదిలీలు జరిగాయి. విశాఖపట్నంలో ఇన్‌ఛార్జి డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎన్.సుజాతకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఇక్కడే ఉప కమిషనర్‌గా నియమించారు. ఆదివారం రాత్రి ఇచ్చిన జిఒలో కనక మహాలక్ష్మి ఆలయ ఇన్‌ఛార్జి ఇఒ భాద్యతలను కూడా అప్పగించారు. అయితే సోమవారం సాయంత్రానికి మారిన ఉత్తర్వుల మేరకు దేవదాయ శాఖ హెడ్ ఆఫీస్‌లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.శోభారాణిని కనకమహాలక్ష్మి ఆలయ ఇఒగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.ముందుగా ఆమెను మహానంది ఈవోగా నియమించారు. కనకమహా లక్ష్మి దేవస్థానం ఇఒగా పనిచేస్తున్న పి.శ్రీనివాసుల రెడ్డిని నెల్లూరు జిల్లా పెంచలకోన లక్ష్మి నరసింహా దేవస్థానం ఇఒగా నియమించారు. విశాఖపట్నం జిల్లా సహాయ కమిషనర్ కె.శిరీషను విజయనగరం జిల్లా ఎసిగా నియమిస్తూ విశాఖపట్నంలోని సంపత్ వినాయగర్ ఆలయ ఇఒగా అదనపు బాధ్యతలు మిగతా 2లో..

విశాఖ విజన్ - 2029 ప్రణాళికను రూపొందించండి

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాను అభివృద్ధి చేసే విధంగా విశాఖ విజన్ - 2029 ప్రణాళికను ప్రభుత్వ శాఖలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని అమలు చేయడానికి నూతన ఆలోచనలతో ఈ విజన్ యాక్షన్ ప్లాన్‌కు రూపకల్పన చేయాలని సూచించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047, విశాఖ విజన్ 2029లపై జిల్లా అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ - 2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా ఆర్థికాభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకొని, వాటి లక్ష్య సాధనకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్వీస్, ఎకనామిక్, ప్రైమరీ సెక్టార్లపై అధికారుల దృష్టి ఉండాలన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం అనుబంధ రంగాల్లో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

భూ రాబందులకు రెవెన్యూ అండ

స్పష్టమవుతోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలోని కబ్జాదారులే మళ్లీ మళ్లీ దురాక్రమణలకు దిగుతుండగా టిడిపి, ఇతర కూటమి పార్టీలకు చెందిన వారంతా ఈ వ్యవహారాలపై మిన్నకుండడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

పెన్సింగ్‌లతో దృష్టి మళ్లించే యత్నాలు

ఆక్రమిత ప్రభుత్వ గెడ్డ, భూముల చుట్టూ పెన్సింగ్‌లు వేసేసి ప్రజల దృష్టిని కబ్జాదారులు మళ్లిస్తున్నారు. గుడ్లవాని పాలెంలోగల 10 సెంట్ల భూమి రూ.కోటికి పైగా విలువ చేస్తుంది. సర్వే నెంబరు 150లో గెడ్డ ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. గతంలో ఒక భవనం నిర్మాణం చేసేందుకు ప్లాన్ చేయగా మధ్యలోనే జివిఎంసి, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. నిర్మాణాలను తొలగించారు. తాజాగా దీని చుట్టూనే పెన్సింగ్ రేకులు వేయబడ్డాయి. పెన్సింగ్‌లు వేసేయడంతో ఈ భూమి సెటిల్ అయిపోయి ఉంటుందన్న భావన స్థానికులకు కలిగించే ప్రయత్నాలను కబ్జాదారులు చేస్తున్నారు. గతంలో గెడ్డగా గుర్తించిన ప్రభుత్వ యంత్రాంగం తాజాగా కళ్లెదుటే పెన్సింగ్ కనిపిస్తున్నా పట్టించుకోకపోవడంపై స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి.

దారపాలెంలో ప్రభుత్వ భూమి కబ్జా

13వ వార్డు దారపాలెం పరిధిలో రూ.కోట్లు విలువ చేసే నిర్మాణాలు సర్వే నెంబరు15/12లో చోటుచేసుకున్నాయి. 300 గజాల ప్రభుత్వ స్థలంలో ఏకంగా ఐదు అంతస్తుల భవంతి నిర్మాణ దిశగా సాగిపోతోంది. దీనిపై మండల రెవెన్యూ అధికారికి తాజాగా ఫిర్యాదులు వెళ్లాయి. ప్రభుత్వ గెడ్డల ఆక్రమణల వల్లే తుపానులు, వరదల సందర్భంగా విపత్తులను ప్రజలు ఎదుర్కోనాల్సి వస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో హైడ్రా అమల్లోకి వచ్చింది. దీన్ని చూసైనా రెవెన్యూ యంత్రాంగం నిర్ధిష్ట చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విశాఖ విజన్ - 2029 ప్రణాళికను రూపొందించండి

పురోగతి ఉండేలా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. రూరల్ డెవలప్‌మెంట్, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ఏటా 15 శాతం తలసరి ఆదాయం పెంచేలా శాఖలన్నీ పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, జివిఎంసి అడిషనల్ కమిషనర్ వర్మ, రెవెన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖలో బదిలీలు

అప్పగించారు. అనకాపల్లిలోని నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.అన్నపూర్ణను విశాఖపట్నం జిల్లా ఎసిగా నియమించారు. కనకమహాలక్ష్మి ఆలయ ఎఇఒ వి.రాంబాబు, ఎఇ సూర్యనారాయణ మూర్తిలను సింహాచలం దేవస్థానానికి బదిలీ చేశారు. విశాఖపట్నం జిల్లా ఇన్‌స్పెక్టర్‌గా అనకాపల్లిలో పనిచేస్తున్న కె.శ్రీధర్‌ను నియమించారు. చౌల్ట్రీ సీనియర్ అసిస్టెంట్ నాగులును అనకాపల్లి నూకాలమ్మ దేవస్థానానికి బదిలీ చేశారు. కరకచెట్టు పోలమాంబ ఆలయ జూనియర్ అసిస్టెంట్ అప్పలరెడ్డిని సంగివలసకు బదిలీ చేశారు.

రైలు సర్వీసులు, సౌకర్యాలపై విస్తృత చర్చ

జరిగింది. సభ్యులు పలు సూచనలు, సలహాలు అందించారు. వాల్తేరు డివిజన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. రైలు ఫ్రీక్వెన్సీని పెంచడం, సేవలను విస్తరించడం, కొత్త లైన్లను నిర్మించడం, రోడ్ అండర్ బ్రిడ్జిలు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలు చర్చకు వచ్చాయి. సమావేశంలో రాజ్యసభ ఎంపీలు గొల్ల బాబూరావు, ముజిబుల్లా ఖాన్, విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్, అరకు ఎంపీ జి.తనుజరాణి, నవరంగాపూర్ ఎంపీ బలభద్ర మజ్హి , విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడు, కోరాపుట్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉల్కా, బ్రహ్మాపూర్ ఎంపీ డాక్టర్ ప్రదీప్ కుమార్ పాణిగ్రాహి, బస్తర్ ఎంపీ మహేష్ కశ్యప్, అనకాపల్లి ఎంపీ సిఎం.రమేష్ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ సంపత్ కుమార్

జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 148 వినతులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జివిఎంసిలో సోమవారం 148 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి కమిషనరు డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి ఆమె నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారానికి వారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

చీటీల పేరిట మోసగించిన వారిపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పెందుర్తి, గాంధీనగర్ పరిసర ప్రాంతాలలో చీటీలు, సాయిరాం గోల్డ్ లక్కీ డ్రా మొదలగు స్కీమ్‌లతో అధిక లాభాలు ఆశ చూపి 540 మంది నుంచి డబ్బులు వసూలు చేసి రూ.14 కోట్లు మేర మోసం చేసిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, సివిల్ కాంట్రాక్టర్ సిల్లా ప్రసాదరావు కుమార్తె కంచి మాధవి, ఆమె కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. వారంతా సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోసం చేసిన వారి ఫొటోలు, అందుకు సంబంధించిన పత్రాలను బాధితులు ప్రదర్శించారు. కార్యక్రమంలో కొలుపూరి నారాయణమ్మ, అమ్మాజీ, కొట్యాడ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

Estd. 2008
NSRIT
NADIMPALLI SATYANARAYANA RAJU INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS
NAAC 'A' GRADE
(Approved by AICTE, New Delhi II Affiliated to JNTUK, Kakinada II An ISO 9001, ISO 14001 & ISO 45001 Certified Institution)
Recognised under Section 2 (f) & 12B of the UGC Act,1956 II Accredited by NAAC with 'A' Grade (3.10/4.00)
SONTYAM, PENDURTHI - ANANDAPURAM Highway, Visakhapatnam-531173 web : www.nsrit.edu.in

APEAPCET-2024-25 | SPOT ADMISSIONS

Engineering aspirants who are interested under Spot Admissions for the following programs of **B.Tech. in Civil, EEE, Mechanical, ECE, CSE, CSE (AI & ML) ,CSE (Data Science)** may visit the college with all original certificates on or before **Sept. 25, 2024**. Your **admission will be made as per the guidelines issued by AP-EAPCET-2024.** Same candidates admitted under Spot Admission are not eligible for Government fee reimbursement.
For Further details contact: **80994 64546, 98858 24167**
Date: 23-09-2024 **Sd/- PRINCIPAL**

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో 50 శాతానికిపైగా ఫీజు రాయితీ కల్పించాలని, పెండింగ్ అక్రిడేషన్లు జారీ చేయాలని కోరుతూ సోమవారం విశాఖ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు జర్నలిస్టు సంఘాలు వినతి పత్రాన్ని అందజేశాయి. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ కింద జర్నలిస్టుల ప్రీమియం చెల్లింపునకు సిఎస్ఆర్ నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపాయి. ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు అధికంగా ఉండటం వల్ల జర్నలిస్టులకు భారం కలుగుతోందని కలెక్టర్‌కు నాయకులు తెలిపారు. గతంలో విశాఖ జిల్లాతో పాటు కొన్ని జిల్లాల్లో ఫీజు రాయితీ కల్పిస్తూ మెమో ఉత్తర్వులు జారీ చేశారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఏడాదీ ఆ విధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.సత్యనారాయణ, ఎపియుడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రామచంద్రరావు, ఉపాధ్యక్షులు కె.చంద్రమోహన్, జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎం.కీర్తన్, ఎపిజెయు అధ్యక్ష, కార్యదర్శులు వి.శ్రీధర్, ఎం.శ్రీహరి పాల్గొన్నారు.

పీపుల్ నేషనల్ కన్వెన్షన్‌కు మేయర్, డిప్యూటీ మేయర్‌లకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరాల ఆర్థిక ప్రగతి, ప్రజల జీవన విధానంపై ఢిల్లీలో జరిగే పీపుల్ నేషనల్ కన్వెన్షన్ - 2024కు రావాలని విశాఖ మేయర్, డిప్యూటీ మేయర్‌లకు ఆహ్వానం అందింది. ఈ విషయాన్ని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

కెజిహెచ్‌లో మరిన్ని సదుపాయాల కల్పన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం కెజిహెచ్‌లో సుడిగాలి పర్యటన చేపట్టారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానందతో కలిసి వివిధ విభాగాలలో ఉన్న రోగులను ప్రత్యక్షంగా పరామర్శించారు. సమస్యలు అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. మాజీ మంత్రి భాట్టం శ్రీరామమూర్తి కోడలు భారతీదేవి సొంత నిధులతో కెజిహెచ్‌లో కార్డియాలజీ వార్డులో సమకూర్చిన ఇసిజి మానిటర్, బిపి ఆపరేటర్లను మాజీ ఎమ్మెల్యే ఎస్‌కె.రెహమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు.

జిల్లా పరిషత్ సిఇఒగా నారాయణమూర్తి

విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లా పరిషత్ సిఇఒగా పి.నారాయణమూర్తి నియమితులయ్యారు. ఆయన కాకినాడలో డిఎల్‌డిఒగా ఇప్పటి వరకూ పనిచేశారు.

అటవీశాఖ అధికారిగా వెంకటరావు

ప్రజాశక్తి - సీలేరు : జీకే.వీధి మండలం సీలేరు అటవీశాఖ రేంజ్ అధికారిగా ఎస్.వెంకటరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వెంకటరావు కేడీపేట అటవీశాఖ రేంజ్ అధికారిగా ఇప్పటి వరకు విధులు నిర్వహించారు.

CHANGE OF NAME

I, **PATTA JAYA SREE**, D/o. Patta Rajesh Kumar Residing at D.No. 49-53-16/13, Ratnam Towers, Flat No. 1, BS Layout, Seethammadhara, Visakhapnatnam Dist.
I here Changed My Name from **P.JAYA SREE THRUSITA** (Old Name) to **PATTA JAYA SREE** (New Name) for all Practical Purposes

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GAJUWAKA. E.A.99 of 2023 in E.P.30 of 2023 in O.S.1 of 2004.

Between:
Guru Udaya Chendra (Died) & others. . . .Petitioners / D.Hrs.
And:
Tiyyala Sankarayya (Died) and others. . . Respondents /J.Drs.
To
2) Tiyyala Venkata Ramana Murthy son of late Rama Sarma aged about 70 years, residing at Door No. 23- 14-24 and 25, Tiyyala Vari Veedhi, Kurupam Market, Visakhapatnam-1
The Petitioners / D.Hrs filed the above petition seeking for the relief against you in the above E.P. The above petition is posted to dt.30-9-2024 for your appearance. Hence you are hereby directed to appear either personally or through your counsel at 10.30 A.M. on dt.30-9-2024. Failing which the matter will be decided in your absence.
P.A.NARASIMHAM.
Advocate, Anakapalle.
PH: 92466 33373.
Anakapalle, Dt.22-09-2024.

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GAJUWAKA. E.A.100 of 2023 in E.P.30 of 2023 in O.S.1 of 2004.

Between:
Guru Udaya Chendra (Died) & others. . . . Petitioners / D.Hrs.
And:
Tiyyala Sankarayya (Died) and others. . . . Respondents /J.Drs.
To
2) Tiyyala Venkata Ramana Murthy son of late Rama Sarma aged about 70 years, residing at Door No. 23- 14-24 and 25, Tiyyala Vari Veedhi, Kurupam Market, Visakhapatnam-1
The Petitioners / D.Hrs filed the above petition seeking for the relief against you in the above E.P.. The above petition is posted to dt.30-9-2024 for your appearance. Hence you are hereby directed to appear either personally or through your counsel at 10.30 A.M. on dt.30-9-2024. Failing which the matter will be decided in your absence.
P.A.NARASIMHAM.
Advocate, Anakapalle.
PH: 92466 33373.
Anakapalle, Dt.22-09-2024.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM I.A.613/2024 in O.S.186/2010

Between:
Smt. Kothapali Lakshmi Kantham, being rep. by her sale agreement cum General Power Attorney Holder i.e., Animireddi Maheswara Rao ...Petitioner/Plaintiff
And:
Smt. Gandepalli Adilakshmi &others ...Respondents/Defendants
NOTICE
To,
R-1: Smt. Gandepalli Adilakshmi, W/o. Nanaji, R/at Q.No.522/D, Sector-IX, Ukkunagaram, Gajuwaka, Visakhapatnam.
R-3: Smt. Manthena Lakshmi, W/o. Ganapathi Raju, R/at D.No.31-21-10, Kurmannapalem, Gajuwaka, Visakhapatnam.
Whereas, the named petitioner/plaintiff has instituted the above interlocutory application (IA) against you for restoration suit. The said IA stands posted to **15-10-2024** in the above-named Court.The above matter is stands posted for your appearance either in person or through your counsel before the Hon'ble Court on **15-10-2024** at **10:30 A.M.,** failing which the matter will be decided accordingly in your absence.
(By Order of the Hon'ble Court)
V.S. PAVAN & GORLE PRASAD Advocates,
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM I.A.614/2024 in O.S.186/2010

Between:
Smt. Kothapali Lakshmi Kantham, being rep. by her sale agreement cum General Power Attorney Holder i.e., Animireddi Maheswara Rao ...Petitioner/Plaintiff
And:
Smt. Gandepalli Adilakshmi &others ...Respondents/Defendants
NOTICE
To,
R-1: Smt. Gandepalli Adilakshmi, W/o. Nanaji, R/at Q.No.522/D, Sector-IX, Ukkunagaram, Gajuwaka, Visakhapatnam.
R-3: Smt. Manthena Lakshmi, W/o. Ganapathi Raju, R/at D.No.31-21-10, Kurmannapalem, Gajuwaka, Visakhapatnam.
Whereas, the named petitioner/plaintiff has instituted the above interlocutory application (IA) against you to condone delay in filing the restoration petition. The said IA stands posted to **15-10-2024** in the above-named Court.The above matter is stands posted for your appearance either in person or through your counsel before the Hon'ble Court on **15-10-2024** at **10:30 A.M.,** failing which the matter will be decided accordingly in your absence.
(By Order of the Hon'ble Court)
V.S. PAVAN & GORLE PRASAD Advocates,
Visakhapatnam.

IN THE HONOURLABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM E.P. 5/2016 IN O.S.751/2015

Between:
Ch. Yadagiri Reddy . . . D.Hr/Plaintiff
And:
Jeeru Rambabu Reddy (died) & another . . . J.Drs/Defendants
NOTICE
R3) Smt. Jeeru Suramma, W/o. Rambabu Reddy, Hindu, aged about 60 years r/at D.No. 46-1-16/A, Kummari Street, Dondaparthi, Visakhapatnam.
R4) Jeeru Manga Reddy, S/o. late Rambabu Reddy, Hindu, aged 35 years, r/at D.No. 46-1-16/A, Kummari Street, Dondaparthi, Visakhapatnam.
R6) Jeeru Aruna, W/o.late Ramasuri Srinivasa Reddy, Hindu, aged 35 years, r/at D.No. 46-1-16/A, Kummari Street, Dondaparthi, Visakhapatnam.
(LR's of deceased 1st J.Dr/Defendant) J.Drs/defer
Please take notice that the Honourable court was pleased to order notice to you in the above matter through this publication as the petitioner/D.hr filed the petition u/sec 50 of C.P.C. for adding the LR's of the deceased 1 J.Dr. Therefore, you are hereby called upon to appear before this Honourable court on **03-10-2024 at 10.30 A.M.** personally or through an Advocate. If you fail to appear before this Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed.
K.V.RAJASEKHAR
Advocate, Visakhapatnam.
Cell : 98486 17890

శ్రీచైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 5వ వార్డు పరిధి మధురవాడలోని శ్రీ చైతన్య విద్యా సంస్థ హాస్టల్‌ను ఇంటర్మీడియట్ ఆర్‌ఐఒ పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ డిమాండ్ చేశారు. మధురవాడలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల హాస్టల్‌ను సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. హాస్టల్ భోజనంలో నాణ్యత లేకుండా పెడుతున్నారని, పురుగులు చాలా సార్లు వచ్చాయని తెలిపారు. వైపై కోసం ఏటా ప్రతి విద్యార్థి నుంచీ రూ.3000 అక్రమంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. మంచినీరు, మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యమూ అనేక రూపాల్లో విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే ఈ హాస్టల్‌ను ఆర్‌ఐఒ సందర్శించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ దగ్గర ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు రవి, దుర్గ, సాయి, సిఐటియు జిల్లా నాయకులు రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై దాడులు

- ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి -ఆనందపురం : పేకాట శిబిరాలపై ఆనందపురం పోలీసులు ముమ్మర దాడులుచేశారు. సోమవారం వచ్చిన సమాచారం మేరకు కల్లివానిపాలెంలో పేకాట శిబిరాలపై దాడిచేసి ఏడుగురిని పోలీసులు అరెస్టుచేశారు. రూ.7 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని సిఐ వాసునాయుడు హెచ్చరించారు.

స్థల వివాదంలో ముగ్గురికి రిమాండ్

ప్రజాశక్తి - ఆరిలోవ : స్థల వివాదం కేసులో ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... చినగదిలి, దీనదయాల్‌పురంలో దంగేటి కనకరాజు, దంగేటి శివప్రసాద్, దంగేటి శ్రీనివాసరావు, దంగేటి అప్పలరాజుకు వారసత్వంగా తండ్రి మరిడయ్య నుంచి 144 గజాల స్థలం ఉంది. గత కొంత కాలంగా ఈ స్థలం విషయమై వారసుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 22న దంగేటి శివప్రసాద్, దంగేటి శ్రీనివాసరావు, దంగేటి మురళీకృష్ణ స్థలంలో పనిచేస్తుండగా దంగేటి కనకరాజు, అతని కుమారులు శివకృష్ణ, వరప్రసాద్ వచ్చి దంగేటి మురళీకృష్ణపై దాడి చేశారు. మురళీకృష్ణ ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆరిలోవ పోలీసులు సోమవారం దంగేటి కనకరాజు, అతని కుమారులు శివకృష్ణ, వరప్రసాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కోటవురట్ల : మండలంలో పాములవాక గ్రామానికి చెందిన కోటిపల్లి గోవింద (32) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక ఎస్‌ఐ గంగరాజు తెలిపారు.

పిజిఆర్‌ఎస్‌లో 5 వినతులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్)లో పలు సమస్యలపై 5 వినతులు కార్యాలయం సూపరింటెండెంట్‌కు అందాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 3, యుసిడి, ప్రజారోగ్య విభాగాలకు సంబంధించి చెరొక వినతులు అందాయి. సంబంధిత వినతులను ఆయా విభాగాల అధికారులకు పంపించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు.

ఫార్మాసిస్టుల ర్యాలీ

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యాన సోమవారం స్థానిక కళాశాల నుంచి తగరపువలస వరకు ఫార్మాసిస్టులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబివి.రాజు మాట్లాడుతూ, వైద్య, ఆరోగ్య రంగంలో ఫార్మాసిస్టుల ప్రాముఖ్యతను వివరించారు. హెల్త్ కేర్ డెలివరీలో ఫార్మాసిస్టుల పాత్ర, ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించారు.

ఎన్‌ఎస్‌ఆర్‌ఐటిలో అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని శొంఠ్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎఐసిటి అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ప్రసాద్ రాజు మాట్లాడుతూ, ప్రతి రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎన్ ప్రసాదరాజు, ప్రిన్సిపల్ ఎస్.శంభుప్రసాద్, స్పీకర్ పి.సాయిప్రసాద్, కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎస్.శిరీష, డాక్టర్ రామ్‌కుమార్ పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి -ఆనందపురం: గుడిలోవ విజ్ఞాన భారతి విద్యార్థులు హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 22న కర్ణాటకలోని బెలగావిలో జరిగిన జోనల్ లెవెల్ హ్యాండ్ బాల్ పోటీల్లో అండర్ -17 బాలుర విజయం సాధించారని పేర్కొన్నారు. వారు నవంబర్ 10 నుంచి 13వ తేదీ వరకు రాజస్థాన్‌లోని ఖుర్దలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు.

29న యోగాసన పోటీలు

ప్రజాశక్తి- భీమునిపట్నం :ఎంవిపి కాలనీ ఐఐఎం బిజినెస్ స్కూల్‌లో ఈ నెల 29న జిల్లా స్థాయి యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయి నాగేశ్వరరావు, టివిఎస్.ప్రసాదరావు సోమవారం తెలిపారు. 9 నుంచి 14, 14 నుంచి 18, 18 నుంచి 28 ఏళ్ల లోపు ఉన్న వారు పోటీకు అర్హులని తెలిపారు.

భూదాన భూములు అన్యాక్రాంతంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -యంత్రాంగం

మధురవాడ : విశాఖపట్నం రూరల్ మండలంలో ఉన్న విలువైన భూదాన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు సిపిఐ నాయకుడు మరుపల్లి పైడిరాజు ఫిర్యాదు చేశారు. పరదేశిపాలెం గ్రామ సర్వే నెంబర్ 132లో సుమారు 55 ఎకరాలు, సర్వే నెంబర్ 166/1లో సుమారు 10 ఎకరాలు, గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని రెవెన్యూ అధికారులు సహాయ సహకారాలతో ప్రజా ప్రతినిధులు అన్యాక్రాంతం చెయ్యడానికి చేసిన ప్రయత్నాలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఇప్పుడు మరలా ఆ భూములు కాజేయ్యడానికి ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని వివరించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి విలువైన భూములను కాపాడాలని, ప్రజా అవసరాలకు వినియోగించాలని కలెక్టర్‌ను కోరారు. అక్రమాలకు పాల్పడిన ఆర్‌డిఒ భాస్కరరెడ్డికి పెందుర్తి మండలంలో ప్రీహోల్డ్ భూముల్లో జరిగిన అక్రమాలపై విచారణ అధికారిగా నియమించడం సరికాదని, వెంటనే ఆ బాధ్యతల నుంచి భాస్కరరెడ్డిని తప్పించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చినవారిలో సిపిఐ నాయకులు ఎస్‌కె.రెహమాన్, పి.చంద్రశేఖర్, జెడి.నాయుడు ఉన్నారు.

ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఫిర్యాదు

ఆనందపురం : ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బమ్మిడి ఉమా సూర్యనారాయణ సోమవారం జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఆనందపురం రెవెన్యూ పరిధిలో 1998 సంవత్సరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సర్వేనెంబర్ 281, 276లో 2 ఎకరాల 40 సెంట్లు అప్పటి తహశీల్దార్ వేణుగోపాల్ కేటాయించి చుట్టూ ప్రహరీ నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అప్పట్లో నిధులు కొరత వల్ల స్థలం ఖాళీగా వదిలేయడంతో అది కబ్జాకు గురైందని వివరించారు. పిహెచ్‌సికి, జూనియర్ కళాశాలకు కేటాయించిన 4 ఎకరాల స్థలం పూర్తిస్థాయిలో కబ్జాకు గురయ్యాయని, వెంటనే స్వాధీన పరుచుకొని ప్రహరీ నిర్మించాలని కోరారు. జాతీయ రహదారి ప్రక్కనే గంభీరం రిజర్వాయర్‌కు వెళ్లే 80 అడుగుల రోడ్డు మార్గంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళలో ఇష్టానుసారంగా కాంక్రీట్ వ్యర్థాలు, వేస్ట్ మెటీరియల్ వేస్తున్నారని గంభీరం సర్పంచ్ వానపల్లి లక్ష్మి సోమవారం స్పందనలో జివిఎంసి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

మహాధర్నా పోస్టర్ విడుదల

పోస్టర్‌ను విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -మధురవాడ : అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను జివిఎంసి జోన్-2 కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం రూ.28,728 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎంవి.ప్రసాద్, డి.అప్పలరాజు, సిహెచ్.శేషుబాబు, ఎస్.రామప్పడు, జి.కిరణ్, బి.నరసింగరావు, డి.సూరిబాబు, యు.ఆదిలక్ష్మి, బి.దుర్గ, బి.రాంబాబు, కె.రాజు, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి పెదగదిలి, సంతపాలెంలో సామాజిక భవనం అదనపు అంతస్తుకు సోమవారం విశాఖ ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ శంకుస్థాపన చేశారు. జివిఎంసి నిధులు రూ.26 లక్షల వ్యయంతో అదనపు అంతస్తు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, టిడిపి నాయకులు గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలారావు, బుడుమూరు గోవింద తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం ప్రారంభం

జివిఎంసి 10వ వార్డులో సామాజిక భవనాన్ని సోమవారం విశాఖ ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, 12వ వార్డు ఇన్‌చార్జ్ ఒమ్మి అప్పలరాజు, ముగడ రాజారావు, రాగతి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి క్రీడా పోటీలను మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, పిట్ట సురేష్‌తో కలిసి పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన అండర్ 14, అండర్ 17 కేటగిరీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, యోగా, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. మండలం, అర్బన్ పరిధిలోని 28 ప్రభుత్వ పాఠశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు పొట్నూరు మురళీ మోహన్‌రావు, ఎస్‌జిఎఫ్ మండల సమన్వయకర్త సిహెచ్.వెంకటరెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ కె.భాగ్యలక్ష్మి, వైస్‌ఛైర్మన్ చిట్టిబాబు, పలువురు పిఇటిలు, టిడిపి నాయకులు తమ్మిన సూరిబాబు, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు.

సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి

ప్రజాశక్తి -గాజువాక : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని వక్తలు పేర్కొన్నారు. అరుణోదయ కళా సమితి ఆధ్వర్యాన మిందిలో సీతారామ ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి నానాజీరావు, వల్లీ వెంకటరావు, సిగటాపు అప్పలరాజు మాట్లాడుతూ, సీతారాం ఏచూరి మృతితో దేశం గొప్ప మేధావిని కోల్పోయిందన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు పోరాడారని కొనియాడారు.

రెడ్డిపల్లి హైస్కూల్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు సమాయత్తం

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను స్థాపించి ఈ నెల 19వ తేదీకి 73 సంవత్సరాలు పూర్తయి 74 సంవత్సరాలు రావడంతో 75 సంవత్సరాల కార్యక్రమంలో భాగంగా ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు సమాయత్తమయ్యారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సన్యాసిరావుతో సమావేశమయ్యారు. 1951 సెప్టెంబర్ 19న ఉమ్మడి మద్రాసు రాష్ట్రం సమయంలో పాఠశాలను ఏర్పాటుచేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులు 30 మంది హాజరయ్యారు. ఇంకా మిగిలిన విద్యార్థుల వివరాలు తీసుకొని అక్టోబర్ 20వ తేదీన సమావేశం కావడానికి నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.రాంబాబు, శ్యామసుందరరావు, హరిబాబు, బి.సన్యాసినాయుడు, నారాయణమూర్తి, నమ్మి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

నేటి నుంచి పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-యంత్రాంగం

వ్యవసాయ, దాని అనుబంధ శాఖల ఆధ్వర్యాన ఈ నెల 24వ తేదీ నుంచి నాలుగు నెలల పాటు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్లను పలుచోట్ల సోమవారం ఆవిష్కరించారు.

భీమునిపట్నం : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం పోస్టర్‌ను శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఉత్పత్తితో పాటు రైతులకు ఆదాయం పెరుగుదలకు వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తారని వ్యవసాయ శాఖ ఎడి బొడ్డేపల్లి విజయ ప్రసాద్, డిపిడి ఎ.మోహనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డీడీ డాక్టర్ చంద్రశేఖర్, ఎడిలు డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ బి.వెంకటరమణ, డిఆర్‌సి ఎడిఎలు జి.హరికృష్ణ, సిహెచ్ సుబ్రమణ్యం, ఎఫ్‌డిఓ లావణ్య, పట్టు పరిశ్రమ ఎడి జీవన్, మార్క్‌ఫెడ్ డిఎం రమేష్, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల ఎఒలు బి.శివకోమలి, సిహెచ్ సంధ్య రత్న ప్రభ, ఎంవి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : వారానికి రెండు రోజులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎంవి.చలం తెలిపారు. ప్రతి మంగళ, బుధవారాలలో రెండు గ్రామాలలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఆనందపురం : గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ తెలిపారు. మంగళవారం వెల్లంకి, వేములవలస గ్రామాల్లో కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి -గాజువాక : మౌలిక సదుపాయాలు కల్పనకు కృషిచేస్తానని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెప్పారు. రూ.50 లక్షల ఖర్చుతో పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన భవన నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు కోసం రెండు అదనపు గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మీబాయి, గంధం శ్రీనివాసరావు, దల్లి గోవింద రెడ్డి, గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి, పెదగంట్యాడ తహసీల్దార్ రామారావు, కూటమి నాయకులు వెంకట రమణారెడ్డి, కోన తాతారావు, గడశాల అప్పారావు, ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

భీమిలి ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి పారిశుధ్య కార్మికుల కోసం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయవాడ వరదల్లో నీటిలో ఉంటూ ప్రజలు అంటురోగాల బారిన పడకుండా పనిచేసిన జివిఎంసి పారిశుధ్య సిబ్బంది సేవలను ప్రశంసించారు. పారిశుధ్య కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పి.సింహాచలంనాయుడు, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి తాగునీటి సరఫరా వద్దు

ఐద్వా ఆధ్వర్యాన మహిళల నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అర్ధరాత్రి వేళ తాగునీటి సరఫరా తగదంటూ ఐద్వా ఆధ్వర్యాన పందిమెట్ట మహిళలు సంతోషిమాత కాలనీలో ఉన్న సర్క్యూట్ హౌస్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జగదాంబ జోన్ అధ్యక్షురాలు కె.మణి మాట్లాడుతూ పంది మెట్టలో జివిఎంసి కుళాయిల ద్వారా మంచినీరు అర్ధరాత్రి సమయంలో ఇస్తున్నారని, దీంతో మహిళలు నిద్ర మానుకుని నీటిని పట్టుకోవాల్సి వస్తోందని తెలిపారు. నీరు కూడా సన్నని ధారతో రావడంతో ఒక బిందె నిండటానికి అరగంట సమయం పడుతోందన్నారు. సంవత్సర కాలంగా ఈ ప్రాంతంలో తాగునీటి సరఫరా బాగోలేదన్నారు. పాత, కొత్త రెండు టాప్‌లలోనూ నీరు సరిగా రావడం లేదన్నారు. నెల రోజుల నుంచి రాత్రి 11 గంటలకు నీరు వస్తోందని, అప్పటి వరకూ మహిళలు వేచి ఉండటంతో అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. దొంగల భయం వెంటాడుతోందన్నారు. పురుగులు, పాములు తమను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. గంజాయి, మద్యం సేవించిన వారితో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కుళాయి నీటిని జనం అందుబాటులో ఉన్న సమయంలో, ఎక్కువ ధార వచ్చే విధంగా ఇవ్వాలని, లేకుంటే ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జోన్ నాయకులు ఆర్.వరలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మహిళలు

చదివిన పాఠశాలను అభివృద్ధి చేసే భాగ్యం

ఎమ్మెల్యే గణబాబు

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : విద్యార్థిగా తాను చదివిన పాఠశాలను అభివృద్ధి చేసే భాగ్యం తనకు దక్కిందని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 1983- 84 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు 40 వసంతాలు పూర్తి సుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటుచేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థి, స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ ప్రసంగించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేసినట్లు చెప్పారు. కొత్త భవనాలు, ఆడిటోరియం, పాఠశాల చుట్టూ ప్రహరీ, ఇండోర్ స్టేడియం నిర్మించినట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థులు సింహాచలం మాజీ సర్పంచ్ పాసర్ల ప్రసాద్, రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత నందవరపు సోములు, గోపాలపట్నం టిడిపి నాయకులు కెవి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థులమైనందుకు గర్వంగా ఉందని, పాఠశాల పురోభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం రాష్ట్ర, జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో సుమారు 50 పురస్కారాలు సాధించిన ఈ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మండూరు సింహాచలం, స్పోర్ట్స్‌లో రాష్ట్ర, జాతీయస్థాయిలో అనేక పతకాలు సాధించిన పూర్వ విద్యార్థి సిహెచ్ అప్పలరాజును ఎమ్మెల్యే గణబాబు సత్కరించారు. పాల్గొన్న పూర్వ విద్యార్థులందరికీ ఈ సందర్భంగా జ్ఞాపికలను పంపిణీ చేశారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ వివిఎన్‌ఎం రాజా మృతి

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక మాజీ మున్సిపల్ చైర్మన్ వివిఎన్ఎం.రాజా సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. గాజువాక మున్సిపాలిటీగా ఉన్న సమయంలో చైర్మన్‌గా ఎన్నికయ్యారు. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్‌లో ఉన్నారు. తర్వాత వైసిపి, తర్వాత బిజెపిలో పనిచేశారు. ప్రస్తుతం వైసిపిలో కొనసాగుతున్నారు. వివిఎన్ఎం.రాజా మృతి వార్త తెలుసుకున్న అభిమానులు, బంధువులు శివాజీనగర్‌లో ఉంటున్న ఆయన ఇంటికి చేరుకున్నారు.

ఆలయాల నిర్వహణ నుంచి ప్రభుత్వాలు తప్పుకోవాలి

ప్రజాశక్తి-మాధవధార : ఆలయాల నిర్వహణ నుంచి ప్రభుత్వాలు తప్పుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఒబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం సెక్యులర్ అయినప్పుడు హిందూ ఆలయాలు మాత్రమే ప్రభుత్వ పాలనలో ఉండకూడదని పేర్కొన్నారు. ఆలయాలు నిర్వహణకు ట్రస్ట్ బోర్డులను రాజకీయ నాయకులతో నింపడం వల్ల కల్తీ వ్యాపారాలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు.

గీతంలో ఐడిఇ బూట్ క్యాంప్

ప్రజాశక్తి-మధురవాడ : యువతలో వినూత్న ఆలోచనలు ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ విద్యాశాఖ, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎఐసిటిఇ) సంయుక్తంగా వాద్వాని ఫౌండేషన్ సహకారంతో ఐదు రోజుల పాటు నిర్వహించే "ఇన్నోవేషన్, డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ (ఐడిఇ)" బూట్ క్యాంప్ సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన 233 మంది విద్యార్థులు, 14 మంది ఫ్యాకల్టీ మెంటార్స్ హాజరయ్యారు. గీతం సహ దేశంలోని 9 ఉన్నత విశ్వవిద్యాలయాలలో వర్చ్యువల్ విధానంలో ఈ బూట్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఐసిటిఇ చైర్మన్ ప్రొఫెసర్ టిజి.సీతారామ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎపి ఇన్నోవేషన్ సొసైటీ సిఇఒ టి.అనిల్‌కుమార్, ఇన్వెస్టర్ నెట్‌వర్క్ స్టిరింగ్ కమిటీ డిప్యూటీ చైర్మన్ ఎమ్ఎస్.బాలసుబ్రహ్మణ్యం, ఆ-హబ్ సిఇఒ రవిఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా బోధన జరగాలి

గీతం వర్క్‌షాప్‌లో నిపుణుల సూచన

ప్రజాశక్తి-మధురవాడ : సైన్స్ కోర్సులలో గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలో పట్టు ఉన్నప్పుడే సాంకేతిక ప్రగతి సాధ్యపడుతుందని ఈ దృష్ట్యా పాఠశాల స్థాయిలోనే విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా విద్యాబోధన జరగాలని హైస్కూల్ అధ్యాపకులకు భౌతిక శాస్త్రంలో నూతన అంశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లో నిపుణులు సూచించారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం, నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ విభాగం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలసి రెండురోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.విజయభాస్కర్ మాట్లాడుతూ పాఠశాలలలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచడానికి అటల్ టింకరింగ్ ప్రయోగశాలలతో పాటు స్టెమ్‌ల్యాబ్‌లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సైన్స్ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పట్ల జిజ్ఞాసను అధ్యాపకులు పెంచాలన్నారు. విద్యార్థులలో మేధస్సును పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ మాట్లాడుతూ, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ఇన్‌స్పైర్ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందిస్తుందని పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రాథమిక శాస్త్రాలపై అవగాహన లేనిదే సాంకేతికంగా పురోభివృద్ధి సాధించలేమన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సైన్స్ ప్రయోగాలను వర్చ్యువల్‌గా విద్యార్థులకు నేర్పించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విజయచంద్రశేఖర్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో భౌతిక శాస్త్రం బోధించే అధ్యాపకులకు వివిధ అంశాలపై రెండురోజుల పాటు అవగాహన కలిగించనున్నారు.

అతిథులను సన్మానిస్తున్న గీతం ప్రతినిధులు

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందే..

బ్లాక్ డే నిరసనల్లో కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

అనకాపల్లిలో నిరసన తెలుపుతున్న అఖిలపక్ష కార్మిక, రైతు ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలంటూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ జగదాంబ జంక్షన్‌లో బ్లాక్ డే నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేశారని విమర్శించారు. అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు భారతీయ పని రంగానికి సరికావన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేందుకు మోడీ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఐఎన్‌టియుసి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. సిఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంఎస్ నాయకులు దొమ్మేటి అప్పారావు, ఎఐసిటియు నాయకులు కె.శంకరరావు, ఎపిఎఫ్‌టియు నాయకులు కె.దేవాతో పాటు సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్, నాయకులు జి.అప్పలరాజు, కె.కుమార మంగళం, వై.రాజు, ఎం.సుబ్బారావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు, సహాయ కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్, ఉపాధ్యక్షులు జెడి.నాయుడు, బి.వెంకటరావు, సిఎస్‌టియుఐ నాయకురాలు కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జెఎసి నాయకులు భారత ప్రధానికి రాసిన వినతి పత్రాన్ని విశాఖ జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.

అనకాపల్లి : కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కార్మిక, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద "బ్లాక్ డే" నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకర్రావు, జి.కోటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.దొరబాబు, రైతు నాయకులు కర్రి అప్పారావు, రెడ్డిపల్లి అప్పలరాజు, బాలు గాడి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 23న పార్లమెంట్లో నాలుగు లేబర్ కోడ్స్ బిల్లును ఆమోదించిన నేపథ్యంలో సెప్టెంబర్ 23వ తేదీని కార్మిక సంఘాలన్నీ బ్లాక్ డేగా నిర్ణయించి ఈ ఆందోళన చేస్తున్నట్లుగా తెలిపారు. మోడీ ప్రభుత్వం 8 గంటల పని విధానానికి తూట్లు పొడిచి 12 గంటల విధానం తీసుకురావడం దారుణమన్నారు. మూడు రైతు నల్ల చట్టాలు రద్దు కోసం సాగిన పోరాట స్ఫూర్తితో బీజేపీ తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు ఐక్యతతో పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.రాము, వివి శ్రీనివాసరావు, సిహెచ్ శివాజీ, తేలయ్యబాబు (సిఐటియు), గండి నాయనబాబు, బుద్ధ రంగారావు (రైతు సంఘం), పి మాణిక్యం, డిడి వరలక్ష్మి (ఐద్వా), పి.రమణ (ఎస్‌ఎఫ్‌ఐ), ఏఐటియుసి, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శంకరరావు, కె.త్రినాథ్, బాబ్జి, ఎన్ సత్యనారాయణ, వీరాచారి, పోతురాజు పాల్గొన్నారు.

రాంబిల్లి : సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేవుడు నాయుడు, నాయకులు ఎం నారాయణరావు, కాసియా, వై రాము, నేవీ నిర్మాణ, ముఠా, కొబ్బరి ఒలుపు కార్మికులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐడియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము, మండల కన్వీనర్ కె.సోమునాయుడు, నాయకులు పైడిరాజు, వసంత, రమణ, దుర్గేష్ పాల్గొన్నారు.

పరవాడ : అఖిల భారత కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు పరవాడ ఎన్‌టిపిసి మెయిన్ గేట్ వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఎన్‌టిపిసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.గోవిందరాజు, వెంకట్రావు, పీపీ.నాయుడు పాల్గొన్నారు.

కశింకోట : సిఐటియు ఆధ్వర్యాన కశింకోటలో అంగన్వాడీ, ముఠా, పంచాయతీ శానిటేషన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ప్రజా సంఘాల ఆధ్వర్యాన బ్లాక్ డే నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఎం.నారాయణమ్మ, బి.సత్యవతి, గంప దొరబాబు, పి.అప్పారావు, జి.లోవరాజు, కె.సత్తిబాబు, జి.సత్తిబాబు, జే.సూరిబాబు, బి.పోతురాజు, పిల్లి సూరిబాబు, అప్పారావు, లక్ష్మి, పాల్గొన్నారు.

పబ్లిక్ గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

పలు సమస్యలపై 498 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి

కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో వినతులు వెల్లువెత్తాయి. ఎన్నడూ లేని విధంగా వివిధ సమస్యలపై 498 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ, వారి అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. పబ్లిక్ గ్రీవెన్స్‌కు హాజరు కాని జిల్లా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లాలో వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం వయో వృద్ధులు తల్లిదండ్రుల సంక్షేమం మెయింటినెన్స్ కమిటీ సమావేశం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్లు వారి అభిప్రాయాలను జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, జివిఎంసి జోనల్ కమిషనర్, లీడ్ బ్యాంకు మేనేజర్, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ అధికారులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్లు కె.వి గౌరీపతి, కాండ్రేగుల అప్పారావు, ఎస్.విజయలక్ష్మి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల, బాలికల హాస్టల్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటర్ చదువుతున్న బాలికులకు వసతి గృహం ఏర్పాటు చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కెవి.రమణ, ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు గంగవంశం సంతోష్, గుళ్లిపల్లి రవి, చొక్కాకుల రమణ పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని కొత్త అచ్చర్ల అంగన్వాడీ కేంద్రంలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో సోమవారం గర్భిణులకు సీమాంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. ధనలక్ష్మి, సచివాలయం మహిళా పోలీస్ విమల, సూపర్‌వైజర్ పి. సుచిరత, అంగన్వాడీ కార్యకర్త నాగసత్యవతి, ఆశా కార్యకర్త రమణమ్మ, ఆయా సీత, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స ద్వారా 6 కేజీల కణితి తొలగింపు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం పట్టణంలోని సంజీవని ఆసుపత్రిలో వైద్యులు చీడికాడ మండలం పెద్ద గోగాడ గ్రామానికి చెందిన ఓ మహిళ కడుపునొప్పుతో బాధపడుతుండగా, ఆమెకు శస్త్ర చికిత్స చేసి 6 కేజీల కణితిని తొలగించినట్లు ఆసుపత్రి ఎమ్‌డి ఆడారి చంద్రశేఖరరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలో భాగంగా ఆర్థోపెటిక్ విభాగంలో కీళ్లు, వెన్నుపూసకు సంబంధించిన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసుపత్రిలో సుమారు 80 మందికి ఆపరేషన్లు చేశామన్నారు. అధునాతనమైన పరికరాలు, నిపుణులైన వైద్యులతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న సంజీవని ఆసుపత్రి ఎమ్‌డి చంద్రశేఖరరావు

క్రైస్తవ సమాజంపై దాడులు సరికాదు

ప్రజాశక్తి-అనకాపల్లి

క్రైస్తవ సమాజంపై దాడులు చేయడం సరికాదని క్రైస్తవ సంఘాల నాయకులు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో ఇటీవల క్రైస్తవులపై జరిగిన దాడులకు నిరసనగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సంఘాల నాయకులు, పాస్టర్లు, విశ్వాసులతో కలిసి చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రాలను సమర్పించి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. క్రైస్తవులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. క్రైస్తవులకు రక్షణ కనిపిస్తామని జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యక్షంగా వచ్చి హామీ ఇవ్వాలని పట్టుపట్టారు. ఒక దశలో నిరసనకారులను నిలువరించడం పోలీసులకు కష్టతరంగా మారడంతో నాయకులకు నచ్చజెప్పి ముఖ్య నాయకులతో కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడించారు. దీంతో వారు అంతా శాంతించారు. క్రైస్తవ ప్రగతి పరిరక్షణ సమాఖ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వీకే జేమ్స్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ కేబికె పీటర్ మాట్లాడుతూ ఎలమంచిలిలో జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల నాయకులు పండ్రాన తిమోతి, బి యోహాను, క్రాంతి పాల్, కిరణ్ కుమార్, కెపిడిఆర్ ప్రసాద్, జాన్సన్, బెనర్జీ, ప్రమోద్ కుమార్, ఎం సాల్మన్ రాజు, సిహెచ్ రాజు, ఎం సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డైట్ విద్యార్థులకు స్వర్ణ పతకాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో డైట్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించారు. ఈనెల 14, 15 తేదీల్లో అమలాపురంలో నిర్వహించిన ఎపి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎ.వినయ్ కుమార్ 90 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్, పి.దినేష్ 93 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బిసిహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, డీన్ అకాడమిక్ కె.కృష్ణనాగ్, ఆధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఘనంగా లా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-సబ్బవరం : దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ17వ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ వర్సిటీ 54 మంది విద్యార్థులతో ప్రారంభమైన, నాలుగు కోర్సులతో వేయి మందికి పైగా విద్యార్థులతో 12 రీసెర్చ్ సెంటర్స్‌తో, సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా స్పాన్సర్ చేయబడిన ఐపిఆర్ చైర్ వంటి వాటితో అభివృద్ధి చెందినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇంచార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వ చంద్రనాథ్ మాదాసు, అకాడమిక్ డీన్ సోమాభట్టాచార్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వర్సిటీ విసి

వేట నిషేధ భృతిని వెంటనే ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు జీవన భృతి నిమిత్తం ఇవ్వాల్సిన పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేట నిషేధించిన ప్రభుత్వం ఆ వేటపై ఆధాపడి జీవిస్తున్న మత్స్యకారులకు పరిహారం చెల్లించకపోవడం అన్యాయమన్నారు. వాస్తవానికి నిషేధ రోజుల్లోనే పరిహారం ఇవ్వాల్సి వుండగా ఆ కాలం ముగిసి 3 నెలలు గడిచినా ఇప్పటికీ పరిహారం చెల్లించకపోవడం దారుణమన్నారు. కుటుంబ పోషణ కోసం ఇంట్లో వున్న బంగారు వస్తువులను తాకట్టుపెట్టారన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు జీవన భృతిని వెంటనే విడుదల చేయాలని కోరారు. పరిహారాన్ని రూ.10వేల నుంచి రూ.20 వేలుకు పెంచుతామన్న ఎన్నికల్లో హామీని అమలు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తే కేసులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం జంక్షన్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించిన వాహనదారులపై కేసులు నమోదు చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. అచ్యుతాపురం జంక్షన్‌లో రహదారిపై సోమవారం మధ్యాహ్నం పలు వాహనాల నిలిపివేతపై ఆయన పరిశీలించారు. ప్రధాన రహదారిపై ఆటోలు, బైకులు నిలిపివేసి భారీ వాహనాలు రాకపోకలకు అంతరాయం కల్పిస్తున్న దృశ్యాలను సిఐ నమ్మి గణేష్‌కు చూపించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా సహకరించాలని కోరారు. ఆయన వెంట జనసేన నాయకుడు ద్వారపురెడ్డి బాబ్జి ఉన్నారు.

మండల కేంద్రాలకు బస్సులు నడపాలి

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రాలకు అనుసంధానంగా బస్సులు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు డివిఎస్ నాయుడు, మాజీ సర్పంచ్ తమరాన దాసు స్థానిక శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజుకు విజ్ఞప్తి చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సోమవారం హాజరైన ఎమ్మెల్యేతో వారు మాట్లాడుతూ బుచ్చయ్యపేట మండల కేంద్రానికి అనకాపల్లి జిల్లా కేంద్రం నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

కవితల పోటీల్లో డైట్ విద్యార్థికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కొల్లి కిషోర్ విజయనగరం జెఎన్‌టియు ఆధ్వర్యాన గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా ఈనెల 21న నిర్వహించిన కవితల పోటీల్లో ప్రథమ స్థానం సాధించాడు. ఈ మేరకు సోమవారం వైస్ ఛాన్సిలర్ డాకి రాజ్యలక్ష్మి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, బహుమతి అందుకున్నాడు. కిషోర్‌ను డైట్ కళాశాల చైర్మన్ డి.రత్నాకర్, ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు, అధ్యాపకులు అభినందించారు.

మానసిక వికలాంగులకు రూ.15 వేలు పింఛన్ ఇవ్వాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : మానసిక వికలాంగులకు ఎన్‌టిఆర్ భరోసా కింద రూ.15వేలు మెడికల్ పింఛన్‌కు అర్హత కల్పించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి ఎల్.సుజాతకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్, సంఘ సభ్యులు యలమర్తి రవి బానోద్, దిలీప్, కాండ్రేగుల నూకప్పారావు, అప్పికొండ శివ, పద్మ పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : నిత్యావసర సరుకులు, కూరగాయలు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిందాన కృష్ణ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్యుడు తన నెలసరి ఆదాయంతో తన కుటుంబాన్ని పోషించుకోవడం భారంగా మారుతుందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. జొన్నకోట చెన్న మూర్తి, ఉమా శంకర్ ప్రసాద్, పాల తీర్థపురాజు, పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల పంచాయతీ 14, 15 వార్డుల్లో 15వ ఫైనాన్స్ నుండి రూ.22 లక్షలతో సిసి రోడ్లు, సీసీ కాలువలు నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విల్లూరి సూర్య కుమారి చంద్రశేఖర్, మాజీ ప్రెసిడెంట్ కర్రి బాబి, ఎంపిటీసీలు పంచదార్ల కన్నారావు, చదరం నాగేశ్వరరావు, వార్డు మెంబర్లు కొయ్య భాస్కర్, తర్రా సత్యారావు, రఘు, పీలా విశ్వేశ్వరరావు, తాతు నాయుడు, వియ్యపు సింహాచలం పాల్గొన్నారు.

ప్రమాదస్థాయిలో రైవాడ నీటి మట్టం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయ నీటిమట్టం ప్రమాదస్థాయికి చేరుకుంది. అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా సోమవారం నాటికి 112.85 మీటర్లు చేరింది. ప్రస్తుతం 600 క్యూసెక్కులు వరద నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. 113.30 మీటర్లకు నీటిమట్టం పెరిగితే శారదా నదిలోకి వరద నీరు విడుదల చేస్తామని జలాశయం అధికారులు చెబుతున్నారు. దిగువ ఆయకట్టుకు సాగునీటి అవసరాల కోసం యథావిధిగా కుడి ఎడమ కాలువల ద్వారా 150 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది. ఆదివారం రాత్రి 50 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రైవాడ జలాశయం నీటి నిల్వలపై జలాశయం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

అస్వస్థతతో 'కాన్సాయ్ నెరోలాక్' సెక్యూరిటీ గార్డు మృతి

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని మృతదేహంతో కంపెనీ ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-రాంబిల్లి : అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని రాంబిల్లి మండలం లాలం కోడూరు వద్దనున్న కాన్సాయ్ నెరోలాక్ పెయింట్స్ లిమిటెడ్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న చెల్లూరు నూకరాజు (28) అస్వస్థతకు గురై వైద్య సేవలు పొందుతూ సోమవారం మరణించారు. పూడిమడక గ్రామానికి నూకరాజు కాన్సాయ్ నెరోలాక్ పెయింట్స్ కంపెనీలో ఏడాదిగా సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ఎప్పటిలాగే డ్యూటీకి వెళ్లారు. కంపెనీలో విధులు నిర్వహిస్తుండగా అస్వస్థతకు గురై పడిపోయాడు. వెంటనే కంపెనీ ప్రతినిధులు దగ్గర్లో ఉన్న అచ్యుతాపురంలోని ఓ హాస్పటల్‌కి తీసుకెళ్లారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారు వచ్చిన తరువాత నూకరాజును వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పి వెళ్లిపోయారు. దీంతో నూకరాజును ఆయన తండ్రి వెంటనే విశాఖపట్నం కెజిహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరిశీలించి ఆపరేషన్ చేయాలని చెప్పారు. సోమవారం ఆపరేషన్ చేస్తుండగా నూకరాజు మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో నూకరాజు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కాన్సాయ్ నెరోలాక్ పెయింట్స్ కంపెనీ గేట్ వద్దకు తీసుకొచ్చి ఆందోళన చేపట్టారు. వీరికి స్థానికులు మద్దతుగా నిలిచారు. కంపెనీలో పని చేయడం వలనే నూకరాజు అనారోగ్యానికి గురై మరణించాడని వారు పేర్కొన్నారు.

నూకరాజు మృతదేహంతో ఆందోళన చేస్తున్న బంధువులు

నూకరాజుకు భార్య దేవి, మూడేళ్ల పాప ఉందని, ప్రస్తుతం దేవి గర్భవతి అని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల ప్రణాళికలు రూపొందించాలి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి -అనకాపల్లి

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో కూడిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. జిల్లా అధికారులకు సోమవారం స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలన్నారు. ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని కోరారు. స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి, టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని కోరారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య రంగాల్లో ప్రస్తుత విస్తరణ, దిగుబడులు, తదితర అంశాలను ప్రణాళికలో పొందుపరచాలని ఆదేశించారు. కళాశాలలు, పాఠశాలల్లో విజన్ ఆంధ్ర 2047 కాంపిటీషన్స్ కండక్ట్ చేయాలని సూచించారు. జిల్లా విజన్ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, రూరల్ డెవలప్మెంట్, ప్లానింగ్, అగ్రికల్చర్, సర్వీస్ సెక్టార్ వంటి రంగాలలో అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర -2047 గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047 ప్లాన్‌పై ప్రభుత్వానికి సూచనలు/ అభిప్రాయాలను అందజేసేందుకు స్మార్ట్ ఫోన్ నుండి http://swarnandhra.ap.gov.in/Suggestions లింక్‌తో వచ్చే QR కోడ్ ద్వారా పాల్గొని భాగస్వామ్యం అవ్వాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసే విధానం.... పేరు పేరు, మొబైల్ నెంబర్‌ను నమోదు చేసిన తరువాత ఓటిపి వస్తుంది, దానిని నమోదు చేస్తే ధ్రువీకరణ వస్తుంది. తరువాత జిల్లా, వయస్సు, లింగం, వృత్తిని, ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేయాలని సూచించారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, జెసి జాహ్నవి, అధికారులు

స్వర్ణాంధ్ర-2047 పోస్టర్ ఆవిష్కరణ

సబ్బవరం : స్వర్ణాంధ్ర- 2047 పోస్టర్‌ను సబ్బవరం పంచాయతీ కార్యాలయం ఎదుట టిడిపి కూటమి నాయకులు, పంచాయతీ అధికారులు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కె మూర్తి బాబు, వార్డు సభ్యులు పల్ల తాతారావు, టి.శేఖర్, కూటమి నేతలు బర్ల రమణ. అక్కు బాబు, గొర్ల కుమార స్వామి, చింతల శ్రీనివాసరావు, పల్లి మంగరాజు, జెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయండి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పనిచేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి రామ్మోహన్రావు తెలిపారు. జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సోమవారం అనకాపల్లి డివిజన్ వ్యాప్తంగా పనిచేస్తున్న సహాయ సంచాలకులు, పశు వైద్యాధికారులు, పారా సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు గోపాల మిత్రులతో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి, చిన్నపారుడు రోగం, బ్రూసెల్లా వ్యాధి, ముద్ద చర్మ వ్యాధి వ్యాధులకు నివారణ టీకా లు వేసే కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బి ప్రసాద్ రావు, డివిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు, ఏడీలు డాక్టర్ చిట్టినాయుడు, డాక్టర్ పుష్ప, డాక్టర్ రాంబాబు, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

రాబోయే ఐదేళ్లలో విజన్ ప్లాన్‌పై సమీక్ష

ప్రజాశక్తి-అనకాపల్లి

రాబోయే ఐదేళ్లలో పట్టణ, మండల స్థాయిలో విజన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రెవిన్యూ డివిజనల్ డిప్యూటీ గణాంకాల అధికారి ఎం శశికళ, ఎంపీడీఓ కెవి నరసింహారావు, అనకాపల్లి జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి గణాంకాల అమలు, పట్టణ, మండల స్థాయి పిహెచ్ సిబ్బంది, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డాక్టర్ వెటర్నరీ డైరెక్టర్, సహాయ గణాంకాల అమలు పర్యవేక్షణ అధికారి ఇన్చార్ అధికారి ఈకె శ్రీలక్ష్మీ, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల నుండి మినహాయింపు ఇవ్వాలి

సచివాలయ హెల్త్ సెక్రటరీల నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఏపీ యునైటెడ్ విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయ హెల్త్ సెక్రటరీలు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిఎం అండ్ హెచ్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల దేవకి మాట్లాడుతూ ప్రజలకు వైద్య సహాయాన్ని అందించాల్సిన ఉద్యోగులతో "ఇది మంచి ప్రభుత్వం" అనే ప్రచార కార్యక్రమం చేయించడం సరికాదన్నారు. స్థానిక కూటమి నాయకులు వచ్చిన తరువాత 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించడానికి హెల్త్ సెక్రటరీల వినియోగించడం అన్యాయమన్నారు. దీని వల్ల రోజువారి ప్రజల వైద్య ఆరోగ్య సేవలకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఈ సీజన్‌లో జ్వరాల తీవ్రత విపరీతంగా పెరగడం వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి సమయంలో తమ సేవలు ప్రజలకు కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. సెలవు రోజైన ఆదివారం సైతం కరపత్రాలు, స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఒత్తిడి చేయడం దారుణమన్నారు. ఇప్పటికే వ్యాక్సినేషన్, ఇతర రోజువారి పనుల నిర్వహణతో పాటు యాప్స్ ద్వారా డేటాను పై అధికారులకు చేరవేయటం, ఎమర్జెన్సీ కేసులు, సర్వేలు, ఆరోగ్యశాఖ అప్పగించిన పనులతో సతమత మవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖలు తమ పనులు చేయాలంటే తమ పనులు చేయాలని ఒత్తిడి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యారోగ్య శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం తక్షణ కలుగజేసుకొని తమను వైద్య ఆరోగ్య శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ శివకుమారి పద్మ, ట్రెజరర్ దేవుడమ్మ, టి.విజయ, రేవతి, రమాదేవి, లక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో సచివాలయ హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీలు

వృద్ధులకు బట్టల పంపిణీ

బట్టలను పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో నీలిగుంట గ్రామంలో సోమవారం వినాయక నిమజ్జనం సందర్భంగా వృద్ధులకు మహిళలకు బట్టలు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు వేచలపు భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 500 మందికి బట్టల పంపిణీ చేశారు, అనంతరం భారీ అన్న సమారాధన చేపట్టారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బోడపాలెం మాజీ సర్పంచ్ సత్యంబాబు,జనసేన పార్టీ నాయకులు టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రహదారి నాణ్యత పరిశీలన

నాణ్యత పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని నర్సీపట్నం కేడిపేట వెళ్లే రోడ్డులో ఆరిలోవ అడవిలో మూడున్నర కిలోమీటర్ల రోడ్డును గత ప్రభుత్వంలో రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మాణం చేపట్టారు రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ రహదారి నాణ్యతపై నివేదిక కోరగా, సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ క్వాలిటీ కంట్రోల్ డిఇ శ్రీహరిబాబు ఆధ్వర్యంలో తారు రోడ్డు నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి జెఇఇ ప్రసాద్ పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ దీక్షకు సంఘీభావం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపి అపవిత్రం చేసినందుకు వైసిపి ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా సోమవారం నర్సీపట్నం వెంకటేశ్వరస్వామి ఆలయంలో జనసేన నాయకులు దీక్షా కార్యక్రమం చేపట్టారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో పూర్తి విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించడం ద్వారా భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. సంఘీభావ దీక్షలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మరశా స్వామినాయుడు, ఎం.అప్పలనాయుడు, కొత్తకోట రామశేఖర్, రాము, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, ఐటీ కోఆర్డినేటర్ అల్లు నరేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, విజయ్, నాతవరం మండల నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలోని ఉపమాక వెంకన్న ను సోమవారం జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ నాయకులు దర్శించుకున్నారు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా వెంకన్న దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు తిరుపతి లడ్డూ తయారీలో .గత వైసిపి ప్రభుత్వం కల్తీ నెయ్యి వినియోగించి అపవిత్రత మూటగట్టిందని, ఇది చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకేటి గోవిందరావు ,కురందాసు అప్పలరాజు ,పాము గణేష్ , చంద్రరావు, జోగారావు,రాజా, చిన్న, నాగరాజు, జగన్నాధరావు, సతీష్, అంజి, జగదీష్, శ్రీను, సాయి, నాగరాజు పాల్గొన్నారు.

కోటవురట్ల: గత ప్రభుత్వ నాయకులు తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి పవిత్రతను దెబ్బతీశారని జనసేన నాయకులు గడ్డం బుజ్జి ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న సంప్రోక్షణ దీక్షకు మద్దతుగా సోమవారం మండలంలో సుంకాపూర్ గ్రామం శివాలయంలో పూజలు నిర్వహించారు కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు సింగంపల్లి శ్రీనివాసు, దాసరి భాస్కరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న హోంమంత్రి అనిత

ప్రజాశక్తి- ఎస్ రాయవరం : ప్రస్తుతం రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన కార్యక్రమాలు, ఇచ్చిన హామీల అమలుపై వివరించారు. ప్రజలకిచ్చిన వాగ్దానం ప్రకారం పింఛన్లు సాయం పెంపు, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, డ్వాక్రా మహిళలకు రూ.పదిలక్షల మంజూరు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎన్డిసి సుబ్బలక్ష్మి, ఎంపిడిఓ సత్యనారాయణ, తహశీల్దార్ కె విజయకుమార్, టిడిపి నాయకులు అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, వినోద్ రాజు నల్లపరాజు వెంకటరాజు, తోటనగేష్, జోగినాయుడు మాస్టారు, గెడ్డం బుజ్జి సిబిఎస్ జి.అప్పన్న, కుమారస్వామి పాల్గొన్నారు.

తగరపువలస : జీవిఎంసి ఒకటో జోన్ పరిధిలో గల పలు ప్రాంతాల్లో సోమవారం 'ఇది మంచి ప్రభుత్వం' పై ప్రచార సభలు, కార్యక్రమాలు నిర్వహించారు. జీవిఎంసి రెండో వార్డులో జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పిల్లి ప్రేమ ప్రసన్న వాణి, యుసిడి ఎపిడి వై.సంతోష్‌కుమార్, టిడిపి, జనసేన నాయకులు ఎర్రయ్యరెడ్డి, జీరు సత్యం, నీలాపు శంకరరెడ్డి, ఎన్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. జీవిఎంసి మూడో వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుపాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుచ్చయ్యపేట మండల పరిషత్ ఆవరణలో సోమవారం సమావేశం నిర్వహించారు.చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తుందన్నారు.. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, నియోజకవర్గ పరిశీలకులు మూర్తి యాదవ్, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపిడిఓ సువర్ణ రాజు ఎంపీపీ దాకారపు నాగేశ్వరిదేవి, కూటమి నాయకులు గోకివాడ కోటేశ్వరరావు, తమరానదాసు, దొంకిన అప్పలనాయుడు, సర్పంచ్ సుంకర లక్ష్మి, కోరుకొండ రవికుమార్, దేవర అప్పారావు, దొడ్డి కిషోర్, కోట సత్యనారాయణ, డిఎస్ నాయుడు పాల్గొన్నారు.

జిసిసిలో ఖాళీలను భర్తీ చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహమూర్తి

ప్రజాశక్తి - మాడుగుల: జిసిసిలో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో గిరిజన సహకార సంస్థలో. .1991 నుంచి కొన్నేళ్లుగా నియామకాలు లేకపోవడం, రిటైర్మెంట్లతో ప్రస్తుతం 882 ఖాళీలు వున్నాయన్నారు .2014లో, 900 మందిని,నియమించినా, రాష్ట్రవిభజన తర్వాత 468 మంది ఉద్యోగులు ఏపీలోనే ఉన్నారన్నారు.. ప్రస్తుతం కార్పొరేషన్‌లో 226 మంది ఉద్యోగులు ఉండగా, 882 ఖాళీలు ఉన్నాయన్నారు డివిజనల్ మేనేజర్లు ఎనిమిది, సీనియర్ మేనేజర్లు 15, జూనియర్ మేనేజర్లు 16 ఖాళీలు ఉన్నాయన్నారు. ఇక విశాఖపట్నం జిసిసి పరిధిలో 65 సీనియర్ అసిస్టెంట్లు, 78 జూనియర్ అసిస్ టెంట్లు, 28 హెవీ వెహికల్ డ్రైవర్లు, 31 తేలిక పాటి వాహన డ్రైవర్లు, 409 సేల్స్ మెన్, 209 ఆఫీస్ అసిస్టెంట్లు , మూడు ఇతర పోస్టులు.ఖాళీలు ఉన్నాయన్నారు. జిసిసి డిపోల్లో 22 సాధారణ, మరో 156 కాంట్రాక్టు ఉద్యోగులతో నిర్వహించడం వల్ల సేల్స్‌మెన్ల కొరతతో కొందరు రెండు మూడేసి డిపోలను నిర్వహించాల్సి వస్తోందన్నారు. సేల్స్‌మెన్ కొరతతో పలు డిపోలు మూతబడడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

జిసిసిలో ఉద్యోగులు, సిబ్బంది కొరతతో పూర్తిస్థాయిలో గిరిజనులకు సేవలు అందించలేని పరిస్థితి ఉందని, ఇప్పటికే అనేక గిరిజన ఉత్పత్తుల కొనుగోళ్లు నిలిపేయగా, కొన్నింటిని నామమాత్రంగా కొనుగోలు చేస్తుండడం వల్ల గిరిజనులు దళారుల బారిన పడి తీవ్రంగా నష్టపోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకుని తక్షణమే రిక్రూట్‌మెంట్‌ను ప్రారంభించాలని, అప్పుడే జిసిసికి పూర్వ వైభవానికి వస్తుందని తెలిపారు ఏటా రూ.2500 కోట్ల వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తోన్న స్వయంప్రతిపత్తి సంస్థ జిసిసిని నిర్వీర్యం చేయకుండా ఖాళీల భర్తీతో గిరిజన యువతకు ఉద్యోగాలను కల్పించడం ద్వారా పూర్వవైభవం తేవాలని కోరారు.

ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన

ప్రజాశక్తి -కోటవురట్ల: రాష్ట్ర భూ వ్యవహారాల కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో నిర్వహిస్తున్న ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన మూడవరోజు సోమవారం కూడా సాగింది. మండలంలో ఆరు బృందాలుగా ఏర్పడిన రెవెన్యూ అధికారులు సోమవారం చివరిరోజున ఆయా గ్రామాలలో భూముల పరిశీలన చేపట్టారు. చౌడువాడ గ్రామంలో నాతవరం తాహసిల్దార్ వాసు క్షేత్రస్థాయిలో రైతుల సమక్షంలో పత్రాలను పరిశీలించారు. కాగా మండలంలో కొన్ని భూముల పరిశీలనపై పూర్తిగా స్పష్టత రావాల్సి ఉందని సమాచారం, ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన కార్యక్రమం పట్ల పలువురు అక్రమార్కులు ఆందోళన చెందుతున్నారు పూర్తిస్థాయి విచారణ అనంతరం అధికారులు మీడియాకు వెల్లడిస్తామని తెలిపారు, మండల వ్యాప్తంగా సుమారు 580 ఎకరాలలో భూములపై విచారణ చేపడుతున్నారు.

స్వర్ణాంధ్ర @ 2047పై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర @ 2047 పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేసారు. కార్యక్రమంలో ఎఓ సీతా రామరాజు, ఇఒపిఆర్‌డి సత్యనారాయణ పాల్గొన్నారు

మార్గం మూసివేతపై రైతుల ఫిర్యాదు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : పూర్వం నుంచి ఉన్న మార్గాన్ని దౌర్జన్యంగా మూసేసి 25 మంది రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న భూస్వామి వెంకటఫణివర్మపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిలకు చెట్టుపల్లి గ్రామ రైతులు వినతిపత్రం అందజేశారు. చెట్టుపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 563, 561లో పసుపులేటి వారి పాకలు నుండి కావుడుపాలెం వరకు ఉన్న దారి గుండానే వ్యవసాయ భూములకు తాత ముత్తాతల నుండి తాము వెళ్లేవారిమని, కానీ 25 మంది రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ ఈనెల 17న వెంకట పణివర్మ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులు, వారి అనుచరులతో దారి మార్గాన్ని ఆక్రమించారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మార్గాన్ని తెరిపించాలని కోరారు.

అనుమతుల్లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఎస్ రాయవరం : మండలంలో అనుమతి లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ కె విజయకుమార్ హెచ్చరించారు. సోముదేవునిపల్లి గ్రామ పొలాల్లో నుండి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లపై ఫిర్యాదు రాగా వెంటనే స్పందించారు. అనుమతుల్లేకుండా మట్టి తరలిస్తున్న వారిని మొదటి తప్పుగా హెచ్చరించి వదిలేశారు.

పారిశుధ్య కార్మికులకు వైద్యపరీక్షలు

మాడుగులలో పారిశుధ్య కార్మికులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - మాడుగుల: మాడుగుల ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి, స్వచ్ఛత హీ సేవ ప్రయోజనాలను వివరించినట్లు జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బ మహేష్, బిజెపి నాయకులు మండల సుబ్బలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వద్దాది వరలక్ష్మి , కోడా వెంకటేశులు, పుట్టా నానాజీ , దర్మిశెట్టి అప్పి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

నక్కపల్లి : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వద్ద ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి పారిశుధ్యకార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి సత్యనారాయణ, ఎఒ సీతారామరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 91వ వార్డు పరిధి లక్ష్మీనగర్‌లో జివిఎంసి సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను తరిమి కొట్టాలంటే పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పారిశుధ్య, నీటి సరఫరా, వివిధ శాఖల కార్మికులు వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అనకాపల్లి : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం తుమ్మపాల పంచాయితీ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో ఎంపీటీసీ సభ్యులు చదరం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), కూటమి నాయకులు విశ్వేశ్వరరావు, తాత నాయుడు, పల్లెల గణేష్, గొంతిన శ్రీను, వియ్యపు సింహాచలం, కోన అప్పారావు, వైసిపి నాయకులు కొయ్య భాస్కరరావు, ఈవో ఈశ్వరరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన సంపద కేంద్రాలు వర్మీ కంపోస్టు ద్వారా పంచాయితీలకు ఆదాయం ఉంటుందని ఎంపీడీవో ఎస్.అప్పలరాజు అన్నారు. సోమవారం మండలంలోని ఎ.కోడూరులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి ప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా మార్కెట్‌లో సమస్యలపై వినతి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : మున్సిపాలిటీ, మండలాధికారుల మధ్య సమన్వయం లోపం వల్ల స్థానిక ఇందిరా కాయగూరల మార్కెట్లో నెలకొన్న అపారిశుధ్యం, ఇతర సమస్యలను పరిష్కరించాలని సామాజిక, ఆర్థిక వెనుకబడిన తరగతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.శివనారాయణరావు కోరారు. ఈ మేరకు సోమవారం ఆర్‌డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అలాగే రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి అక్రమ సాగు, రవాణాతో విద్యార్థులు, యువత, పౌరులు వాటికి బానిసలుగా మారడంతోపాటు, సంబంధిత కేసుల్లో ఇరుక్కుని భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో సెబ్సా సభ్యులు పాకలపాటి అరవింద్ కుమార్, ఇ. ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి- కోటవురట్ల: అంబేద్కర్‌ను అవమానించిన ఉండి ఎమ్మెల్యే రఘురామరాజు, కాకినాడలో దళిత వైద్య ప్రొఫెసర్‌పై దాడికి పాల్పడిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీలపై సోమవారం దళిత నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు, వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో ఎం.అప్పలరాజు, మైలపల్లి త్రిమూర్తులు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను కొనసాగించాలి

సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్

వాలంటీర్ల ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు నేత కుమార్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లు అందరినీ యధావిధిగా విధుల్లో కొనసాగించాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్‌కెఎస్‌వి. కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వలంటీర్లు నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. కేవలం రూ.5 వేల తక్కువ గౌరవ వేతనాలతో పనిచేస్తున్న వాలంటీర్లులో అత్యధిక మంది మహిళలు ఉన్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను బలోపేతం చేసి, నెలకు రూ.పది వేలు చెల్లించి, వారి సేవలను సమర్ధవంతంగా వినియోగించుకుంటామని ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు హామీ ఇచ్చాయనఆనరు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినా ఇప్పటివరకు వాలంటీర్లకు జీతాలు చెల్లించడం లేదన్నారు. తక్షణమే బకాయి పడ్డ జీతాలను చెల్లించాలన్నారు. వాలంటీర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతును నిచ్చి, భవిష్యత్తులో వారి పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, అర్హతను బట్టి వాలంటీర్లను వాటితో భర్తీ చేయాలని కోరారు. వాలంటీర్లు ప్రభుత్వం పనులు చేశారే తప్ప, వైసిపి పార్టీ పనులు చేయలేదని, వారందరూ వైసిపి కార్యకర్తలు కాదన్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు విడనాడి, వాలంటీర్లు అందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల ధర్నాకు సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్. జ్యోతీశ్వరావు, కె.కుమార మంగళం, జి అప్పలరాజు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు హోం మంత్రి అనిత పరామర్శ

పరామర్శిస్తున్న హోంశాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి- ఎస్ రాయవరం :మండలంలో బంగారమ్మపాలెం గ్రామంలో సోమవారం నాడు పర్యటించిన హోంమంత్రి అనిత ఇటీవలే అచ్చుతాపురం ఫార్మా ప్రమాదంలో మృతి చెందిన పూసర్ల వెంకటసాయి అనే యువకుడు కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ కారే దుర్గారావు ఇటీవలే అనారోగ్యం కారణంగా మృతి చెండటంతో, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దుర్గారావు కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంద భరోసా ఇచ్చారు.. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు మేజర్ల వినోద్ రాజు మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం మాజీ మండల పార్టీ అధ్యక్షులు నల్లపురాజు వెంకటపతి రాజు, పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- నక్కపల్లి : ప్రజల నుంచి వచ్చిన వినతులకు పరిష్కార మార్గం చూపుతామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం నక్కపల్లి క్రిష్ టౌన్ షిప్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. భూ సమస్యలు, కుటుంబ సమస్యలు, శాంతి భద్రతలపై అత్యధికంగా ఫిర్యాదులు అందాయి. 300 పైగా ప్రజల నుంచి అర్జీలు వచ్చాయి .ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామన్నారు కొన్ని సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఆకడికక్కడే పరిష్కరించారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఎంపికైన ఐదుగురు విద్యార్థినులు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోఉమ్మడి విశాఖజిల్లా స్థాయిలో జరిగిన అండర్ 17 విభాగంలో యస్ రాయవరం బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు హెచ్ఎం ఎంఎస్ సత్యన్నారాయణ తెలిపారు ఎయు జిమ్నాజియమ్ స్టేడియం లో ఈ నెల 19న జరిగిన జిల్లాస్థాయి టోర్నమెంట్ , ఎంపికల్లో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినులు కర్రి కావ్య, అటపాకల భార్గవి, గుజ్జేటి వాహిని, వీర్ల వైష్ణవి, కొలగాని వర్షిణి రాష్ట్రస్థాయి పుట్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు. విద్యార్థినుల ఎంపిక పట్ల హెచ్ఎం సత్య న్నారాయణ, పిఇటి శ్రీనివాసరావు, యస్ ఎమ్ సి ఛైర్మన్ ప్రసాద్, వైస్ ఛైర్మన్ అనిత అభినందనలు తెలిపారు.

నేడు పాత మల్లంపేటలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలో ఈ నెల 24న సాయంత్రం 4 గంటలకు పాతమల్లంపేట గ్రామంలో మండలంలో పొలం బడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి సుధారాణి తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఉందన్నారు. రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

ప్రత్యేక గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

ఆర్‌డిఒ జయరాం ఆధ్వర్యంలో 552 అర్జీల స్వీకరణ

వినతులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ జయరాం

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లిలో తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన ప్రత్యేక పబ్లిక్ గ్రీవెన్స్‌లో అర్జీలు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో కారిడార్ నిర్వాసితులు తరలివచ్చారు .వైజాగ్- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం మండలంలోని చందనాడ, వేంపాడు, రాజయ్యపేట, బుచ్చి రాజుపేట, డిఎల్ పురం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఏపీఐఐసీ అధికారులు భూములు సేకరించారు. పరిహారం చెల్లింపు, ఇతర సమస్యలపై నిర్వాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వాసితుల నుండి అర్జీలు స్వీకరణకు నర్సీపట్నం ఆర్‌డిఒ జయరాం, తహసిల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పబ్లిక్ గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. జిరాయితి ,సాగు, డీ పట్టా ,చెట్లు, ఇల్లులు,పశువుల పాకలు, బావులు ,ఇతర వాటికి ఇవ్వవలసిన పెండింగ్ పరిహారం చెల్లించాలని , ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్ద సంఖ్యలో నిర్వాసితులు వ్యక్తిగతంగా అర్జీలను అధికారులకు అందజేశారు. కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లులో అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్‌లో చందనాడ నుండి 216, మూలపర్ర 110, అమలాపురం 49 , బుచ్చి రాజుపేట 46, రాజయ్యపేట 22, పాటిమీద 15, డి ఎల్ పురం 51, వేంపాడు 11, బోయపాడు 12, నిర్వాసితుల నుండి మొత్తం 532 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల వారిగా దరఖాస్తులను పరిశీలించి ,గ్రామాల్లో సర్వే చేపట్టి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు . సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, మండల కార్యదర్శి మనబాల రాజేష్ ,పిక్కి శ్రీనివాసరావు తదితరులు నిర్వాసితులకు సేవలందించారు. నిర్వాసితుల సమస్యలపై దరఖాస్తులను నింపి సహకరించారు.

నిర్వాసితులకు సహకరిస్తున్న సిపిఎం నేతలు

ఘనంగా సంకేత భాషా దినోత్సవం

నక్కపల్లిలో చార్టులను ప్రదర్శిస్తున్న హెచ్ఎం, ఐఇఆర్‌టి

ప్రజాశక్తి- గొలుగొండ :మండలంలోని ఏఎల్ పురం హైస్కూల్‌లో సంజ్ఞ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం ఆధ్వర్యంలో చెవిటి, మూగ వారు ఏరకంగా తమ భావాలను సంజ్ఞలు, చేతి వేళ్లను, ముఖ కవళికలు, శరీక హావభావాలు ఉపయోగించి తమ భావాలను ఎలా తెలియజేస్తారో వివరించారు. సైన్ లాంగ్వేజ్ ప్రాముఖ్యత, విద్యవ్యవస్థకు, నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుంటే వివరించారు. అనంతరం విద్యార్ధులకు పెన్నులు, నోటు బుక్స్, పండ్లు వంటివి అందజేశారు. హెచ్ఎం నాగభూషణం పాల్గొన్నారు.

నక్కపల్లి :మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ సంజ్ఞా భాష దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు అప్పారావు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ మాట్లాడుతూపాఠశాలలో చదువుతున్న బదిర విద్యార్థులు సమిళిత విద్యా బోధన ద్వారా సాధారణ విద్యార్థులలాగే విద్యను ముఖ కదలికలు, అవయవ కదలికల ద్వారా వారు దేనికైనా సమాధానం చెప్పగలరని, చదవగలరని, రాయగలరని అన్నారు.

పింఛను మంజూరు చేసి ఆదుకోండి

అంధురాలి వేడుకోలు

వేములపూడి అర్జునమ్మ

ప్రజాశక్తి -కొత్తకోట : ఆవసాన దశలో ఒంటరై చూపు కోల్పోయి దుర్భర జీవితం గడుపుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని రావికమతం మండలం కొత్తకోట ప్రకాష్‌నగర్ రెల్లి కాలనీకి చెందిన వృద్దురాలు వేములపూడి అర్జునమ్మ (65) అధికారులను వేడుకుంది. సోమవారం స్థానిక విలేకరులకు బాధిత అర్జునమ్మ తెలిపిన వివరాలివి. తనకు ఇద్దరు కుమారులున్నారని వీరిలో ఒకరు ఉపాధికి వలస వెళ్ళి పోగా, మరొక కుమారుడు గ్రామంలోనే ఉన్నా తనను పట్టించుకోలేదని వాపోయింది. తన భర్త తాతలు ఇటీవలే మరణించారన్నారు. భర్త మరణం తర్వాత తాను ఏకాకినై పోయానన్నారు. తర్వాత దృష్టిలోపం రావడంతో దుర్భర జీవితం గడపాల్సి వస్తోందన్నారు. బంధువులు, కుటుంబసభ్యులు ఇరుగు పొరుగువారు దయతో పిడికెడు మెతుకులు పెడితే తింటున్నానని ఆవేదన వ్యకతం చేసింది. ఈ పరిస్థితిలో తనకు ప్రభుత్వ పింఛన్ మంజూరు చేసి జీవనాధారం కల్పించాలని వేడుకుంది.

స్పీకర్ అయ్యన్నను కలిసిన ఆర్‌టిఒ రమేష్

అయ్యన్నను కలిసిన ఆర్‌టిఒ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.రమేష్ సోమవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం పరిధిలో రోడ్ సేఫ్టీ, వాహనాల ఇన్సూరెన్స్ సంబంధిత రికార్డులపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. యువతకు రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా కళాశాలల్లో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రికార్డులు లేని వాహనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.